# బాప్తీస్మమిచ్చు యోహాను ప్రజలను పశ్చాత్తాప-పడమని పిలుపునిచ్చాడు.

పిల్లలకు బోధించేవారు R3b చదివి అధ్యయనం చేయాలి.

**ప్రార్థన :** పరలోకమందున్న మా ప్రియమైన తండ్రీ, బాప్తీస్మమిచ్చు యోహానువలె ఉండడానికి మాకు సహాయం చేయండి. అతనివలె పాపులు పశ్చాత్తాపపడి క్రీస్తువైపు తిరిగేలా చేయడానికి మాకు సహాయం చేయి.

1. **మీ హృదయాన్ని దేవుని వాక్యంతో సిద్ధపర్చుకొండి.**

బాప్తీస్మమిచ్చు యోహాను వేలాదిమంది పాపులు పశ్చాత్తాపపడేలా ఎలా చేశాడో లూకా 3:1–18 లో కనుక్కోండి.

- తాము మంచివారమని అనుకొనేవారు బాప్తీస్మం పొందడానికి వచ్చినప్పుడు యోహాను వారితో ఏమన్నాడు?
- పాపులు తమ పాపాలను ఒప్పుకొంటూ బాప్తీస్మం పొందడానికి వచ్చినప్పుడు యోహాను వారి కొరకు ఏం చేశాడు?



లూకా 15:1–10 లోని తప్పిపోయిన గొర్రె కథలో పరలోకంలో దేవదూతలు ఎందుకు సంతోషిస్తారో కనుక్కోండి.

ప్రజలు తమ పాపాలను బట్టి పశ్చాత్తాపపడేలా చేయడానికి కొంత మంది బోధకులు వారిని తిట్టి భయపెట్టడానికి ప్రయత్నిస్తారు. అయితే ఎవరినైనా పశ్చాత్తాపపడేలా చేయడానికి మనం అవలంబించాలని ఆయన కోరుకొనే మేలైన మార్గం యేసు ఈ కథలో వివరించాడు.

- నీవు దారితప్పిన గొర్రెవని ఊహించుకో, మంచికాపరి నిన్ను వెదుకుతూ వచ్చినట్టుగా తలంచుకో.



- ఆయన తన చేతులతో నిన్ను మృదువుగా ఎత్తుకొని తిరిగి తన మందలోకి అంటే అతని ప్రజల వద్దకు తీసుకొని వెళ్తాడు.
- ఆయన నిన్ను శిక్షిస్తాడనీ, నీపై కోపగిస్తాడనీ నీవు భయపడితే, ఆయన ముఖం కేవలం ప్రేమను, సంతోషాన్ని చూపిస్తుంది.
- ముందో, వెనకో మనందరమూ దారి తప్పిపోయేవారమే కానీ తప్పిపోయిన గొర్రెలు యేసుకెంతో విలువైనవి.
- తప్పిపోయిన గొర్రెను కనుగొనునంత వరకు కాపరి మిగిలిన గొర్రెలను వదిలిపెట్టడానికి కూడా వెనుదీయడు.
- మనం దారి తప్పిపోయినప్పుడు కూడా యేసు మనలను ప్రేమిస్తాడు. రోమా 5:8
- పాపులను పశ్చాత్తాపపడమని చెప్పడంలోనూ, దారితప్పే విశ్వాసులను తిరిగి పూర్వస్థితికి తీసుకొని రావడంలోనూ అతి ప్రాముఖ్యమైన విషయం “వారిని ప్రేమించడం”. వారి మీద తీసుకొనే క్రమశిక్షణ చర్యలు కాదు.

- ఒకవేళ నీవు ఒక చిన్న బిడ్డను కోపంగా క్రమశిక్షణలోకి తెస్తే అతడు కూడ కోపంగానే స్పందించవచ్చు. ఒకవేళ నీవు ప్రేమగా ప్రవర్తిస్తే అతడు నేర్చుకొంటాడు.
- మీ మందలో ఎవరైనా దారి తప్పితే, అతనిపై మీరు తీసుకొనే క్రమశిక్షణా చర్యల ముఖ్య ఉద్దేశం అతన్ని పునరుద్ధరించడమే అయి ఉండాలి గాని అతన్ని శిక్షించడం కాదు.
- అపొస్తలుడైన పౌలు గలతి 6:1లో ఇలా చెప్పాడు.“సహోదరులారా, ఒకడు ఏ తప్పితములోనైనను చిక్కుకొనినయెడల ఆత్మసంబంధులైన మీలో ప్రతివాడు తానును శోధింపబడుదునేమో అని తన విషయమై చూచుకొనుచు, సాత్వికమైన మనస్సుతో అట్టివారిని మంచిదారికి తీసికొని రావలెను.
- కొన్నిసార్లు కొంతమందిని సరిదిద్దడానికి కఠినమైన చర్యలు తీసుకోవల్సి వస్తుంది. అయితే వాటిని మన ప్రేమతో చేయాలి.

**2. మీ జతపనివారితో కలిసి వారమంతా చేయవల్సిన పనుల ప్రణాళికను తయారు చేసుకొండి.**

క్రీస్తును స్వీకరించవల్సిన అవసరత ఉన్న స్నేహితులను దర్శించి, దేవుడు వారిని ప్రేమిస్తున్నాడని, వారి పాపాలను క్షమించి నిజమైన పవిత్రత మరియు నిజమైన సంతోషంతో నిండిన నూతనమైన నిత్యజీవాన్ని ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాడని వివరించాలి.

దారి తప్పిపోయిన విశ్వాసులను దర్శించి, గలతి 6:1లో చెప్పినట్టుగా వారిని తిరిగి సరియైన మార్గానికి తీసుకొని రండి.

- వారు మారుమనస్సునొందిన విషయాన్ని ప్రేమ పూర్వకంగా వారికి జ్ఞాపకం చేయండి.
- తమ పాపపూరిత స్వభావాన్ని దేవుడు ఒప్పింపజేయడానికి వారు అంగీకరిస్తారా లేదా గమనించండి.
- దేవుని గొప్ప ప్రేమను వారు గ్రహిస్తున్నారా లేదా కనుక్కోండి.
- వారి జీవితాలను రూపాంతరం చెందించమని దేవున్ని కోరుతూ వారితో కలిసి ప్రార్థించండి.

**3. మీ జతపనివారితో కలిసి ఆరాధన సమయం కొరకు కార్యక్రమాన్ని తయారుచేయండి.**

ప్రస్తుతావసరాలు మరియు స్థానిక ఆచారాలకు తగిన కార్యక్రమాలను ఎన్నుకొండి.

లూకా 3:1–18 నుండి బాప్తీస్మమిచ్చే యోహాను కథను చెప్పండి లేదా నాటికగా ప్రదర్శించండి. పాఠం మొదటి భాగంలో మీరు కనుగొన్న విషయాలను గూర్చి ప్రశ్నలడగండి.

తప్పిపోయిన గొర్రెను గూర్చిన ఉపమానం చెప్పండి లేదా అభినయించండి. పాఠంలో మొదటి భాగాన్ని అనుసరించి, ప్రజలను పశ్చాత్తాపపడమని ఏవిధంగా పిలుపు నివ్వాలో మరియు తప్పిపోయిన గొర్రెలను తిరిగి మందలోకి ఎలా తేవాలో యేసు బోధించిన విధానాన్ని వివరించండి.

మనం రక్షన పొందాలంటే మనుషులపాత్ర ఏమిటో, దేవుడేం చేస్తాడో వివరించండి.

- వ్యక్తి పశ్చాత్తాపపడి, మారు మనస్సుపొంది, దేవున్ని నమ్మాలి (యోహాను 3:1–8)
- దేవుడు మనలను క్షమించి తన బిడ్డలుగా మనలను శాశ్వతంగా ముద్రిస్తాడు మరియు పరిశుద్ధాత్ముడు మనకు ఆత్మీయ పునర్జన్మనిస్తాడు. (ఎఫెసి 1:13–14)

**ప్రభురాత్రి భోజనం** పరిచయం చేయడానికి లూకా 3:4–7 చదవండి. ప్రజలు బాప్తీస్మమిచ్చు యోహానునొద్దకు వచ్చి తమ పాపాలను ఒప్పుకోవడం గూర్చి దానిలో వ్రాయబడింది.

విశ్వాసులమైనమనం ప్రభురాత్రి భోజనం తీసుకోకముందు మన పాపాలను ఒప్పుకోవడంతో ఇది పోలి ఉందని వివరించండి. మనలను మనం పరీక్షించుకొని మన పాపాలను దేవుని ముందు ఒప్పుకొంటాం. 1 కొరింథి.11:28.

పిల్లలు జక్కయ్య కథను నాటికగా ప్రదర్శించేలా చూడండి. నాటిక ప్రదర్శన అయిపోయిన తర్వాత పెద్దల నడగడానికి

వారు ప్రశ్నలు కూడ సిద్ధపర్చుకోవచ్చు.

మనం తిరిగి జన్మించడంలో "మానవ పాత్ర" మరియు దేవుని పాత్ర ఏమిటో వివరించండి.

- మానవపాత్ర (మనపాత్ర) : పశ్చాత్తాపపడం (మనలను క్షమించి మన హృదయాలను మార్చే దేవునియందు విశ్వాసముంచడం), రోమా 12:2.
- దేవుని పాత్ర: మనలో నూతన జీవముంచి శాశ్వతంగా మనలను తన బిడ్డలుగా ముద్రించడం, 1 పేతురు 1:3, ఎఫెసి 1:11–14.
- యాకోబు 2:14–23 చదవండి తర్వాత అడగండి:
- యాకోబు ప్రస్తావించిన రెండు రకాల విశ్వాసాలేమిటో?
- రెండు రకాల విశ్వాసాల మధ్య భేదం కలిగించే విషయమేది! *(జీవితంలో మంచి మార్పును తెచ్చి మంచి పనులు చేసే విధంగా పురికొల్పే విశ్వాసాన్ని దేవుడు ఆశిస్తాడు. పశ్చాత్తాపంతో ప్రారంభం కాని విశ్వాసం విషయంలో జాగ్రత్తగా ఉండాలి. దయ్యాలు కూడ నమ్మి వణుకుతాయని యాకోబు చెప్పాడు.)*
- క్రింది పద్యాన్ని చదవండి. **క్రొత్త కాపరిచెవిలో అపవాది గుసగుస**

అబద్ధికుడు గురి చూస్తాడు, బాణం ఎగురుతుంది! దానిలోని విషం యుక్తిగల అబద్ధాలను వదులుతుంది!

వాటిలోని సందేశం? వారి హృదయాలలో క్రీస్తు ఉంటే, అడగవద్దు. కేవలం కృపను గూర్చి మాట్లాడు, దేవుని నియమాలను మర్చిపో!

మీ గుడినిండా సభ్యులు నిండేలా ఏదైనా మాట్లాడు! పశ్చాత్తాపపడమనీ, పరలోకం నుండి దిగివచ్చిన వాన్ని నమ్మమనీ వారి నడగవద్దు!

వారి హృదయాలు కదిలించవద్దు, కన్నీళ్ళు తెప్పించవద్దు కేవలం వారి దురద చెవులకు కావల్సినది వినిపించు.

ఏ ఫలాలనివ్వని వట్టి విశ్వాసాన్ని బోధించు. నేనూ దాన్ని ఒప్పు కొంటాను!!

**అడగండి:** తమలో పశ్చాత్తాపం కలగడానికి దేవుడేలా సహాయపడ్డాడో సాక్ష్యమివ్వమని విశ్వాసులనడగండి.

ఒక యౌవనస్థురాలి ఉదాహరణ ఇది. "కొన్నేళ్ళపాటు నేనొక గురువును వెంబడించాను. సంస్కృతంలో మంత్రాలు పఠించాను, ఆశ్రమంలో జీవించాను. స్వంతగా నా అంతట నేను ఒక సత్యాన్ని ఆవిష్కరించడానికి, దాదాపుగా మరణించాననే చెప్పాలి. కాని ఒకరోజు నన్ను నేను రక్షించుకోలేని పాపినని గ్రహించాను. యేసునన్ను ప్రేమిస్తున్నాడనీ నన్ను రక్షించగలడనీ తెలుసుకొన్నాను. శక్తిహీనులైన దేవుళ్ళను వదిలిపెట్టాను. అపనమ్మకమనే నా పాపాన్ని క్షమించమని వేడుకొన్నాను, నా జీవితాన్ని యేసుకు అర్పించాను.

అందరు కలిసి **మార్కు 1:5 కంఠస్థం చేయండి.**

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net